మినీ జాతరలపై చిన్నచూపు

- రూ. 59 లక్షలు మంజూరైనా ప్రారంభంకాని పనులు
- 20 రోజుల గడువే ఉన్నా పట్టించుకోని అధికారులు

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 31 (నమస్తే తెలంగాణ) : మేడారం అనుబంధ జాతరలపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మినీ జాతరల అభివృద్ధికి ప్రభుత్వం రూ.59 లక్షలు మంజూరు చేసింది. నియోజకవర్గంలో నాలుగు జాతరలు ఉండగా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. మరో 20 రోజుల్లో మాత్రమే సమయం ఉన్నా అటువైపు ఎవరూ చూడడంలేదనే విమర్శలు వస్తున్నాయి. గత జాతర సమయంలో పూర్తి చేసిన తాత్కాలిక పనులే ప్రస్తుతం దర్శనమిస్తున్నాయి. తీరా సమయానికి కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకొంటారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఫిబ్రవరి 1తో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాతనే పనులు చేపట్టేందుకే అధికార పార్టీ నాయకులు పనుల్లో జాప్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. భూపాలపల్లి మండలం కమలాపూర్ సుమారు 20 వేల మంది, గుర్రంపేట జాతరకు రెండు నుంచి మూడు లక్షల మంది, మొగుళ్లపల్లి జాతరకు సుమారు 2 లక్షల మంది, పూరేడుగుట్ట జాతరకు సుమారు 2 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది. తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు లైటింగ్, తాగునీరు, స్నానాలకు పంపులు ఏర్పాటు చేసి తల్లుల గద్దెలకు పెయింటింగ్ పనులు చేయాల్సి ఉంది. కాగా గుర్రంపేటకు రూ.15 లక్షలు, కమలాపూర్‌కు రూ.10 లక్షలు, పూరేడుగుట్టకు రూ.24 లక్షలు, మొగుళ్లపల్లికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. కేవలం పూరేడుగుట్ట జాతరలో అడపాదడపా పనులు కొనసాగుతుండగా మిగిలిన జాతరల్లో ఇంకా పనులు ప్రారంభం కాలేదు. గుర్రంపేట జాతరను మంత్రి సీతక్క పరిశీలించి వెళ్లగా అక్కడ కూడా ఇంతవరకూ పనులు ప్రారంభం కాలేదు.

భూపాలపల్లి మండలం కమలాపూర్‌లోని మినీ మేడారం

బైక్‌పై పర్యటిస్తూ సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ శబరీష్

ట్రాఫిక్ సమస్య రాకుండా పటిష్ట భద్రత

ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎస్పీ శబరీష్

తాడ్వాయి, జనవరి 31 : మేడారంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. సమ్మక్క, సారలమ్మల దర్శనానికి బుధవారం అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో సుమారు 500 మంది సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడా రోడ్లమీద వాహనాలు నిలుపకుండా చూశారు. ఆదివారం ఎదురైన ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు చేపట్టారు. బైక్‌పై తిరుగుతూ, సిబ్బందికి సూచనలిస్తూ సమస్యలు తలెత్తకుండా ఎస్పీ పర్యవేక్షించారు. తాడ్వాయి నుంచి మేడారం, మేడారం నుంచి పస్రా వరకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూశారు. 25 మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి నిరంతరం గస్తీ నిర్వహించారు. ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీవో అంకిత్, ఏపీవో తదితరులు

క్యాలెండర్ ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో

ఏటూరునాగారం, జనవరి 31 : ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను పీవో అంకిత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైపతి సంతోష్‌కుమార్, కార్యదర్శి జానకీరామ్, పొడెం రత్నం, పులిసె బాలకృష్ణ, కొప్పుల రవి, దబ్బగట్ల శ్రీకాంత్, ఆలం నగేశ్, సురేశ్, సుధీర్ పాల్గొన్నారు.

భూపాలపల్లి సీఐగా నరేశ్‌కుమార్



భూపాలపల్లి రూరల్, జనవరి 31: వరంగల్ మల్టీజోన్-1లో విధులు నిర్వర్తిస్తున్న డీ నరేశ్‌కుమార్‌ను భూపాలపల్లి సీఐగా నియమిస్తూ బుధవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన రాంనర్సింహారెడ్డిని ధర్మపురి సీఐగా బదిలీ చేశారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

భూపాలపల్లి రూరల్, జనవరి 31: ఇంటర్ ప్రయోగ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కే దేవరాజం బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 16 ప్రయోగ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి మూడు విడుతల్లో ఫిబ్రవరి 15 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులు 891 మంది, 220 మంది ఒకేషనల్ ప్రథమ సంవత్సరం, 234 మంది ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిణీ చేయాలని ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఏర్పాట్లు చేయాలి

ములుగురూరల్ : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కే వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ గురువారం నుంచి జరిగే వార్షిక పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించొద్దన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, సీఐ రంజిత్‌కుమార్, సైన్స్ అధికారి జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల : జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, జనవరి 31 : అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఎంపీపీ దావు వినోద అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా ట్రైనీ కలెక్టర్ శివ శంకర్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు తమ మూడు నెలల ప్రగతిని సభ్యులకు వివరించారు. బావుసింగ్‌పల్లి లోతుకుంట చెరువు కొంత ఆక్రమణకు గురైందని సర్పంచ్ దామెర బోయిన నారాయణరావు సభ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చింతకుంటరామయ్యపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, లబ్ధిదారులకు నిధులు అందేలా చూడాలని సర్పంచ్ మధువంశీకృష్ణ సభ దృష్టికి తీసుకొచ్చారు. నిధుల దుర్వినియోగంపై కార్యాచరణ రూపొందించాలని డీఆర్‌డీవో పురుషోత్తంను ఎమ్మెల్యే ఆదేశించారు. పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు విద్యుత్‌శాఖ, వైద్య, ఐసీడీఎస్ శాఖల్లో సమస్యలను విన్నవించగా పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పదవీ కాలం ముగుస్తుండడంతో ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పీటీసీ గొర్రె సాగర్ సర్పంచులను సన్మానించారు. అనంతరం గుంటూర్‌పల్లి, వరికోల్‌పల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీడబ్ల్యూవో నాగేశ్వర్‌రావు, ఎంపీడీవో రామయ్య, తహసీల్దార్ సుమ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలుచేస్తాం

గణపురం : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పార్టీలకతీతంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని పరశురాంపల్లిలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని, రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపెల్లి మంజుల భాస్కర్‌రావు, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఉప సర్పంచ్ ఉడత రవీందర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అప్సర, టీచర్ నవ్య, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రకు వినతి

జనావాసాల మధ్య నుంచి 11కేవీ విద్యుత్ లైన్‌ను వేసే ప్రయత్నాలను నిలిపి వేయాలని కోరుతూ కుందయ్యపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. స్పందించిన ఆయన డీఈకి ఫోన్ చేసి ప్రజలు ఇబ్బందులకు గురయ్యేలా ఇళ్ల మధ్య నుంచి 11 కేవీ లైన్ వేయొద్దని, ఆ ప్రయత్నాలను నిలిపివేయాలని ఆదేశించారు.

లేబర్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

ములుగురూరల్, జనవరి 31: బోగస్ ఏజెన్సీలకు లైసెన్స్‌లు మంజూరు చేస్తున్న ములుగు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద్‌పై చర్యలు తీసుకోవాలని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ బుధవారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ కే సతీశ్ సెక్యూరిటీ అండ్ సివిల్ సర్వీసెస్ ఏజెన్సీకి సరైన ధ్రువపత్రాలు లేకున్నా లైసెన్స్‌ను మంజూరు చేసి ఫాం-6 ద్వారా రెన్యూవల్ చేశారన్నారు. అక్రమంగా ఇచ్చిన లైసెన్స్‌లను రద్దు చేసి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరాఫరా నిలిపివేత

మహదేవపూర్, జనవరి 31 : మహదేవపూర్, పెద్దంపేట, సూరారం సబ్‌స్టేషన్ల పరిధిలో 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు పనుల నేపథ్యంలో గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

4న మండల పరిషత్ భవన ప్రారంభోత్సవం

మహదేవపూర్, జనవరి 31 : మండల కేంద్రంలో నిర్మించిన మండల పరిషత్ కార్యాలయాన్ని వచ్చేనెల 4న మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించనున్నట్లు ఎంపీపీ బన్సోడ రాణిబాయి, ఎంపీడీవో రవీంద్రనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

పలిమెల, జనవరి 31 : మండలంలోని సర్వాయిపేట గ్రామ శివారులో ఎస్సై తమాషారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 90 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 30లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు జనగామ లక్ష్మీపతిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మేడారంలో నాసిరకం పనులు


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్‌రావు

ములుగురూరల్, జనవరి 31 : మేడారం జాతర అభివృద్ధి పనుల్లో అధికారులు, కాం ట్రాక్టర్లు కుమ్మక్కై నాసిరకం పనులు చేస్తూ డబ్బులు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతర నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం జాతర పేరుతో రూ.75 కోట్లు ఖర్చు చేస్తున్నదని, ప్రస్తుతం జరుగుతున్న అన్ని పనులపై విజిలెన్స్ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జంపాల రవీందర్, నాయకులు నర్సయ్య, సారయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

- జీఎం బల్లారి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న జీఎం బల్లారి శ్రీనివాసరావు

భూపాలపల్లి రూరల్, జనవరి 31 : సింగరేణి అధికారులు, కార్మికులు సమష్టిగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని జీఎం బల్లారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో మల్టీ డిపార్ట్‌మెంటల్ టీంలను ఏర్పాటు చేయగా జీ ఎం హాజరై మాట్లాడారు. ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీల పనితీరు, ఉత్పత్తి వ్యయం, తదితర విషయాలపై మల్టీ డిపార్ట్‌మెంటల్ టీం సభ్యులు వివరించనున్నట్లు చెప్పారు. మీరు నేర్చుకున్న విషయాలను వివిధ గనుల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు తెలియజేయాలని జీఎం సూచించారు. ఎస్‌వోటు జీఎం బీ వెంకటయ్య, ఏజీఎం ఎస్ జ్యోతి, డీజీఎం కవీంద్ర, ఇంజనీర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీలోని డ్రైనేజీని పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

కాటారం, జనవరి 31 : పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి నాణ్యమైన విద్యా బోధన చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆయన మండలంలో పర్యటించారు. అంకుసాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ వాటికలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని పర్యవేక్షించారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌లో భాగంగా పండిస్తున్న కూరగాయల చెట్లను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న కిచెన్ షెడ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ పాడై దుర్వాసన వస్తుందని తెలుసుకొని పరిశీలించారు. మరమ్మతులకు ప్రతిపాదనలిస్తే నిధులు మంజూరు చేస్తానన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్, గణితం బోధించారు. పలు ప్రశ్నలు వేసి వారి నుంచి వచ్చిన సమాధానాలతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే 9వ తరగతి విద్యార్థులకు ఇప్పటి నుంచి పదోతరగతి సిలబస్‌పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ప్రత్యేక అధికారి సంజీవరావు, తహసీల్దార్ నాగరాజు, సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు, ప్రిన్సిపాల్ సునీత, సర్పంచ్ సుమలత, సీడీపీవో రాధిక, సూపర్‌వైజర్ అరుణ, ఎంపీవో ఉపేంద్రయ్య, ఏపీవో వెంకన్న, ఎస్‌వో సునీత, కార్యదర్శి షగీర్‌ఖాన్ ఉన్నారు.

ములుగు డీఈవో బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న అబ్దుల్‌హై

ములుగు రూరల్, జనవరి 31 : ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా డాక్టర్ ఎండీ అబ్దుల్ హై బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. వారితో డీఈవో మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. డీఈవోను కలిసిన వారిలో విద్యాశాఖ కోఆర్డినేటర్లు విజయమ్మ, సుదర్శన్‌రెడ్డి, రాజు, సాంబయ్య, రమాదేవి, సైన్స్ అధికారి జయదేవ్, ఉపాధ్యాయులు సురేందర్, శ్రీనివాస్, సతీశ్‌కుమార్, మధుసూదన్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

మేడారంలో కోళ్ల దుకాణాలకు దరఖాస్తులు

ఏటూరునాగారం, జనవరి 31 : మేడారం జాతరలో కోళ్లు విక్రయించేందుకు గిరిజనులు, ఆదివాసీ, మహిళా గిరిజన సంఘాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ పీవో అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత దరఖాస్తులు గురువారం నుంచి మేడారంలోని ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో లభిస్తాయన్నారు. పూర్తి చేసిన దరఖాస్తుకు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ పేరుతో తీసిన రూ. 16 వేల డీడీ, ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారికి లైసెన్స్ మంజూరు చేస్తామని, వారు ఐటీడీఏ, పశుసంవర్ధక శాఖ నియమ నిబంధనల ప్రకారం వ్యాపారం చేయాలన్నారు. షాపులు రాని వారికి డీడీలను తిరిగి ఇస్తామని పీవో పేర్కొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

కృష్ణకాలనీ, జనవరి 31 : భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ ఇటీవల మృతిచెందగా బుధవారం కాకతీయ ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు మృతుడి కుటుంబ సభ్యులకు రూ.41,021 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428

CHANGE OF NAME

★I, THONUPUNOORI PRABHAKAR (New Name) previously THONUPNOORI PRABHAKAR (Old Name), S/o MALLAIAH. R/o. H.No. 11-23-2367/7, Navayuga Colony, Deshaipet Road, Warangal District. T.S. and solemnly declare.
NTW-16895

★I, AYESHA SIDDIQUA, R/o. 31-3-757/1/501, MPSR Towers, F.No. 501, Parimala Cly., Waddepally, Hanamkonda Warangal-Urban-506 370. Changed My Name As AYESA SIDDIQI, W/o. Moosa Khan.
NT-319681

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ట్రాక్టర్ బోల్తాపడి ఆరుగురికి గాయాలు

వెంకటాపురం (నూగూరు), జనవరి 31 : మండలంలోని పాత్రాపురం శివారులో ఛత్తీస్‌గఢ్ రాష్ర్టానికి చెందిన 20 మంది కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బుధవారం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అందులో ఆరుగురికి గాయాలు కాగా స్థానికులు 108లో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కూలీలు వంటచెరుకు కోసం వెళ్లి మండలంలోని చొక్కాల గ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడినట్లు కూలీలు తెలిపారు. ముగ్గురు మహిళలకు కాళ్లు, చేతులు విరగడంతో భద్రాచలం వైద్యశాలకు తరలించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

చిట్యాల, జనవరి 31 : మండలకేంద్రానికి చెందిన బండి మురళి ఇటీవల మృతి చెందగా బాల్య మిత్రులు రూ.18.5 వేలను ఆ కుటుంబానికి అందజేశారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండా సురేశ్, మొలుగూరి రాకేశ్, మైదం శ్రీకాంత్, గడ్డం వెంకటేష్, సాయికుమార్, రాజ్‌కుమార్, గణేశ్, రమణ, నయీంపాషా, అక్బర్, రాజు, రాకేశ్, అశోక్, కృష్ణ, సందీప్, మహేశ్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పత్తి రైతులు

సీసీఐ కేంద్రం ఎదుట రైతులు ధర్నా

కాటారం, జనవరి 31 : మండలంలోని రేగులగూడెం జీపీ పరిధి రుద్ర జన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రం వద్ద బుధవారం రైతులు ధర్నా చేశారు. పత్తి కొనుగోళ్లు సక్రమంగా చేయడం లేదని, నాణ్యత పేరిట రైతులకు ఇబ్బందులు పెడుతూ లోడ్‌తో వచ్చిన వాహనాల నుంచి పత్తి అన్‌లోడ్ చేసుకోవడం లేదని ఆందోళన చేశారు. సీసీఐ సెంటర్ ఇన్‌చార్జి అభయ్‌ప్రతాప్‌సింగ్, ఏఎంసీ కార్యదర్శి షరీఫ్ అక్కడికి వచ్చి పత్తిలో నీళ్లు చల్లుకుని వస్తే నిబంధనల ప్రకారం తీసుకోమన్నారు. నిబంధనల మేరకు ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఆందోళనలో బాపు, సమ్మయ్య, సుదర్శన్, మల్లయ్య, రాజు, రాజయ్య, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, గురువారం నుంచి తాత్కాలికంగా పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు ఏఎంసీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత, కార్యదర్శి షరీఫ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాటారం గిరిజన బాలికల కళాశాల విద్యార్థినుల ప్రతిభ

కాటారం, జనవరి 31 : గిరిజన సంక్షేమ బాలికల కళాశాల విద్యార్థినులు అత్యంత ప్రతిభ చాటారు. రాష్ట్ర స్థాయి 'స్పెల్ బీ' పోటీల్లో ఐ హర్షిత మొదటి స్థానంలో నిలిచినందుకు ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గురుకుల కార్యదర్శి నుంచి రూ.5వేల నగదు బహుమతి అందుకున్నట్లు ప్రిన్సిపాల్ శైలజారాణి తెలిపారు. అలాగే ఉత్తమ విద్యార్థుల కాంపిటీషన్‌లో జూనియర్స్ నుంచి ఏ ప్రజ్ఞ, సీనియర్స్ నుంచి కే హరిప్రియ మొదటి స్థానంలో నిలిచి ఇటీవల రూ.1500 చొప్పున నగదు బహుమతి గెలుచుకున్నారని తెలిపారు. అలాగే చెకుముకి మండల స్థాయి పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

జంగాలపల్లి చెరువులో ట్రాక్టర్లో మట్టి నింపుతున్న జేసీబీ

అక్రమంగా చెరువు మట్టి తరలింపు

వాజేడు, జనవరి 31 : మండలంలోని జంగాలపల్లి కుమ్మరి కుంట చెరువు నుంచి కొందరు ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. రహదారి నిర్మాణ పనులకు ఓ కాంట్రాక్టర్ ఏకంగా జేసీబీని ఏర్పాటు చేసి మట్టి తీయిస్తున్నాడు. ఇందతా తెలిసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నారు. అక్రమ మట్టి, ఇసుక తరలింపులపై ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

సానిటరీ న్యాప్‌కిన్‌ల పంపిణీ

ములుగురూరల్, జనవరి 31 : జిల్లాలోని తొమ్మిది కేజీబీవీల్లో చదువుతున్న 1800 మంది విద్యార్థినులకు లర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సంస్థ సానిటరీ న్యాప్‌కిన్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుబ్బు, గాయత్రి, స్వప్న, కవిత, తులసి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

వెంకటాపురం (నూగూరు) జనవరి 31: విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మండలకేంద్రంలోని వెంకటాపురం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న భౌతిక రసాయన శాస్త్రం స్కూల్ కాంప్లెక్స్‌కు బుధవారం ఆయన హాజరై ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలుపై సమీక్ష చేశారు. టెన్త్ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం గంట పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, సుజాత, రామకోటి, జయరాం, రామ్మూర్తి, శేషగిరిరావు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

కాటారం, జనవరి 31 : మండలంలో అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా విద్యుత్ సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించడం లేదని ఎంపీటీసీలు రవీందర్ రావు, మహేశ్వరి ఆరోపించారు. మిషన్‌భగీరథ నీరు సక్రమంగా అందడం లేదని, నీటి సరఫరా సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చెరువు శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయని అధికారులు నేటికి చర్యలు తీసుకోలేదన్నారు. ఎక్సైజ్, అటవీశాఖ అధికారులు ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో ఉపేంద్రయ్య, ఎంపీటీసీలు. సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

కృష్ణకాలనీ, జనవరి 31 : ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి చేతి వృత్తుల వారు దరఖాస్తు చేసుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులకు గుర్తింపు కార్డుతో పాటు ధృవీకరణ పత్రం ఇవ్వడంతో పాటు టూల్ కిట్ ప్రోత్సాహకం కింద రూ.15వేలు ఆర్థిక సాయం, పనిముట్లు అందజేస్తారన్నారు. ఆర్థిక సాయం కింద మొదటి విడుత రూ.లక్ష రుణం మాజూరు చేస్తారని, 18 నెలల కాలంలో తిరిగి చెల్లించాలన్నారు. రెండో విడుతలో రూ.2 లక్షల రుణాన్ని 36 నెలల్లో చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిజిటల్ (సీఎస్‌సీ) కేంద్రాల్లో ఆధార్ కార్డుతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వాటిని మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా శాఖ పరిశీలిస్తుందన్నారు. ఎంఎస్‌ఎంఈ, ఎంఎస్‌డీఈ, బ్యాంకు తదితర అధికారులతో పాటు కమిటీ అర్హులను ఎంపిక చేస్తుందని అనిల్‌కుమార్ తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన యువతి మృతి

కాటారం, జనవరి 31 : మండలంలోని మద్దులపల్లికి చెందిన పిట్టల కీర్తన (20) సోమవారం గడ్డి మందు తాగగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గత ఏడాది మద్ద రాకేశ్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఇందుకు కిరణే కారణమని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో కేసుపెట్టారు. కొద్ది రోజుల తర్వాత తిరిగి వచ్చిన రాకేశ్ తాను వెళ్లిపోవడానికి కిరణ్‌కు ఎలాంటి సంబంధంలేదని చెప్పాడు. అయినప్పటికీ రాకేశ్ తల్లి రాధ, తమ్ముడు సంతోష్ కిరణ్ కుటుంబ సభ్యులను సూటిపోటి మాటలతో అవమానపరుస్తున్నారు. సోమవారం కిరణ్, అతని తండ్రి సారయ్య పనిపై వేరే గ్రామాలకు వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న కీర్తనను రాధ, సంతోష్ అవమాన పర్చడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగింది. తండ్రి, సోదరుడు ఇంటికి వచ్చే సరికి కీర్తన వాంతులు చేసుకుని అస్వస్థతకు గురైంది. దీంతో వారు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. తన సోదరిని దుర్భాషలాడి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మద్ద రాధ, సంతోష్‌పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

మిర్చి తోటల్లో 80 మంది గుర్తింపు

ఏటూరునాగారం, జనవరి 31 : మిర్చి ఏరే పనిలో 14 ఏళ్లలోపు పిల్లలను పెట్టుకుంటే రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ హెచ్చరించారు. జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట మండలాల్లోని మిర్చి తోటల్లో బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్ హెల్ప్, సీసీఐ సిబ్బంది మూడు రోజులుగా తనిఖీలు చేపట్టి 80 మందిని గుర్తించినట్లు ఆమె వివరించారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం ప్రత్యేక బెంచ్ నిర్వహించి రైతులు, మేస్త్రీలకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన వలస కూలీల్లో పిల్లలు ఎక్కువగా ఉన్నారని వసుధ తెలిపారు. బెంచ్‌లో బాలల సంక్షేమ సమితి సభ్యులు మధు, షాహేద బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్, సీడీపీవో హేమలత, డీసీపీయూ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ, సిబ్బంది జ్యోతి, సుమన్, రాజు, సీహెచ్‌ఎల్ కో ఆర్డినేటర్ నరేశ్, విక్రమ్, గీత, సుదర్శన్, చంటి, సంధ్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు జీపీ ఆస్తులు చూసుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

పలిమెల, జనవరి 31 : సర్పంచుల పదవీ కాలం గురువాంతో ముగియనుండగా ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలను సందర్శించి జీపీ ఆస్తులను చూసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. బుధవారం ఆయన ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులుతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వేసవి సమీపిస్తున్నందున యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ఉపాధి కూలీలు ప్రతిరోజూ 100కు తగ్గకుండా చూడలన్నారు. నర్సరీలో వంద శాతం మొక్కలు మొలకెత్తేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి, ఈసీ శ్రీకాంత్, కార్యదర్శులు శ్రీధర్, మధన్‌కుమార్, వినయ్‌కృష్ణ, పీటర్‌పాల్, సల్మాన్ పాల్గొన్నారు.

ఆహారంపై జాగ్రత్తలు పాటించాలి

ఏటూరునాగారం, జనవరి 31 : విద్యార్థులకు ఇచ్చే ఆహారంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ డీడీ పోచం, డీడబ్ల్యూవో ప్రేమలత కోరారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ వార్డెన్లు, డిప్యూటీ వార్డెన్లు, కుక్‌లకు ఆహార భద్రతపై చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించగా వారు మాట్లాడారు. వంటశాలల్లో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. తాజా కూరగాయలతో వంటలు చేయాలన్నారు . కార్యక్రమంలో ఏసీఎంవో రవీందర్, సీపీవో కృష్ణవేణి, వైద్యురాలు అనిమిషియా, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిల్, హెచ్‌ఎం సారంగపాణి పాల్గొన్నారు.